దీవ్యదీప్తుల
# శోభావళి



అక్షర దర్బార్
పాఠకులు,
ప్రకటనకర్తలకు
దీపావళి
శుభాకాంక్షలు

– ఎడిటర్


www.aksharadarbar.com

బుధవారం 30, అక్టోబర్ 2024

# అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :226 | పేజీలు : 06 | వెల : 05


# కుల గణనపై కాంగ్రెస్ ఫోకస్



- క్షేత్రస్థాయిలో చర్చకు అధికార పార్టీ కసరత్తు
- గాంధీభవన్‌లో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ కీలక సమావేశం
- సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు హాజరు
- కుల గణనపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం


కులగణనపై కాంగ్రెస్ దృష్టి సారించింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు అధిష్టానం కసరత్తు మొదలుపెట్టింది. క్షేత్రస్థాయిలో చర్చకు అధికార పార్టీ తెరలేపింది. ఈ దిశలో పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణపై మరింత ఫోకస్ పెంచింది. ఇటీవలే అన్ని రాష్ట్రాలతో బీసీ కులగణనపై సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే నేడు గాంధీభవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లతోపాటు డీసీసీ అధ్యక్షులతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కీలక భేటీ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు హాజరయ్యారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టనుండటంతో ఈ సర్వేను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. నవంబర్ 6 నుంచి రాష్ట్రంలో ప్రక్రియను ప్రారంభించనున్నారు. నవంబర్ రెండో తేదీన కులగణనపై అన్ని జిల్లాల డీసీసీ అధ్యక్షులు పెద్దఎత్తున సమావేశాలు నిర్వహించి ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతోపాటు కుల గణనపై సందేహాలు నివృత్తి చేసేందుకు గాంధీ భవన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయనున్నారు.

– అక్షరదర్బార్, హైదరాబాద్

06

# బీఆర్ఎస్ నాయకుల్లారా జాగ్రత్త

- అమాయకులను మోసగిస్తే శిక్ష తప్పదు..
- మావోయిస్ట్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్
- కాటారం సబ్ డివిజనలో లేఖల కలకలం



భారత కమ్యూనిస్టు పార్టీ( మావోయిస్టు )
తెలంగాణ రాష్ట్ర కమిటీ

ప్రకటనపత్రిక 29/10/2024

బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో మోసం చేసిన రాజకీయ నాయకులారా ఖబర్దార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పేరుతో అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి దళిత బంధు ఇప్పిస్తామని ఆశలు చూపి మొదటి విడత రెండో విడత అని లక్షల రూపాయలు తీసుకొని ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న రాజకీయ బ్రోకర్స్ లారా ఖబర్దార్ ఇప్పటికైనా తమ పద్ధతులు మార్చుకుని తిరిగి ప్రజల దగ్గర తీసుకున్న రూపాయలు ఇవ్వాలని హెచ్చరిస్తున్నాం. జయశంకర్ భూపాలపల్లి లో మహా ముత్తారం. మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి.మార్క రామ్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి మాజీ జెడ్పిటిసి భర్త లింగమల్ల దుర్గయ్య. మాజీ ఎంపీపీ భర్త రత్నం సడవలి. పీసీసీ నెంబర్ బెల్లంకొండ కిష్టయ్య. కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్. మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని భర్త రాకేష్. భూపెల్లి రాజు. మహాదేవపూర్. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు. మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు. పలిమెల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవాజి తిరుపతి. మల్హాల్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు. భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్తపల్లి హరిబాబు. ప్రజల దగ్గర తీసుకున్న డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వాలి ఇవ్వని ఎడల ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నాం,

jagan
జగన్
అధికార ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో మావోయిస్టు లేఖ కలకలం రేపుతోంది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరున నిన్న విడుదలైన లేఖ సంచలనంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితబంధు పేరుతో అమాయకులను మోసం చేసిన గులాబీ నాయకుల్లారా జాగ్రత్త అంటూ హెచ్చరించారు. అక్రమంగా వసూలు చేసిన డబ్బులు బాధితులకు తిరిగి చెల్లించకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కొందరు నాయకుల పేర్లను ప్రస్తావించడం గమనార్హం. మావోయిస్టు అధికార పార్టీ జగన్ లేఖ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. - అక్షర దర్బార్, వరంగల్

02

# ఎస్పీఎఫ్‌కు బాధ్యతలు

03

- సచివాలయం భద్రతా విధుల నుంచి తెలంగాణ స్పెషల్ పోలీస్ తొలగింపు
- రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం..




# మయోనైజ్‌పై నిషేధం

05

వైద్యారోగ్య శాఖ
కీలక నిర్ణయం

## మోకిల పీఎస్ కు
# రాజ్ పాకాల



### పోలీసుల విచారణకు హాజరైన కేటీఆర్ బావమరిది

03

జన్వాడ ఫామ్‌హౌస్ కేసుకు సంబంధించి మాజీమంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇవాళ మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఇటీవల రాజ్‌పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో న్యాయవాదితోపాటు ఆయన విచారణకు వచ్చారు. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీకి సంబంధించి విషయాలపై విచారించాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఇటీవల సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. - అక్షరదర్బార్, హైదరాబాద్

# రేవంత్‌కు కీలక బాధ్యతలు

03

- మహారాష్ట్ర ఎన్నికల స్టార్ క్యాంపైనర్‌గా ముఖ్యమంత్రి నియామకం
- జాబితా విడుదల చేసిన ఏఐసీసీ..



శివయ్య సన్నిధిలో
# ఉద్యోగి మహిమలు..!

- అంతా తానై చక్రం తిప్పుతున్న ఆలయ ఉద్యోగి

02



అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# శివయ్య సన్నిధిలో ఉద్యోగి మహిమలు..!




- అంతా తానై చక్రం తిప్పుతున్న ఆలయ ఉద్యోగి
- ఇటీవల జరిగిన టెంపుల్ టెండర్లలో వసూళ్లు
- భక్తులు ఇచ్చే విరాళాల్లోనూ చేతివాటం
- మిన్నకుండిపోతున్న ఉన్నతాధికారులు


అక్షర దర్బార్,కాటారం : మహిమాన్వితుడైన శివయ్య సన్నిధిలోనే ఓ ఉద్యోగి తన బహుముఖ రూపాల్లో శివయ్యకే మహిమలు చూపిస్తున్నాడు.దక్షిణ కాశీగా పేరుగాంచిన ముక్తీశ్వరుడి ఆలయంలోనే తన కార్యలీలలను ప్రదర్శిస్తూ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వరుడి ఆలయ దేవాదాయ శాఖ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న రెండో స్థాయి ఉద్యోగి హల్చల్ చేస్తున్నాడు. తాను లోకల్ అంటూ ఆలయ పనులన్నీ తానే చక్కదిద్దుకుంటూ గత కొన్నేళ్లుగా పాతుకుపోయ్ చక్రం తిప్పుతున్నాడు. రాష్ట్ర దేవాదాయ శాఖలో కమీషనర్ స్థాయి నుండి తనకు అండదండలు ఉన్నాయంటూ ఉన్నతాధికారులనే బెదిరిస్తూ పబ్బం గడుపుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దేవదాయ శాఖలో హుండీ కీపర్ స్థాయి నుండి ఆలయం లో రెండో స్థాయి ఉద్యోగం వరకు తనకున్న ధన బలం,ప్రముఖుల అండదండలు తోడు కాగా అతి తొందర్లోనే ఎదిగిన తీరు ఔరా అనిపించాల్సిందే. దీంతో ఉన్నతాధికారులు సదరు ఉద్యోగస్తుడిని ఏం చేయలేక మిన్నకుండిపోతున్న తీరు కాళేశ్వరంలో చర్చనీయాంశకరంగా మారుతున్నది.

## భక్తులు ఇచ్చే విరాళాల్లోనూ చేతివాటం

కాళేశ్వరంలోని ముక్తీశ్వరాలయంలో వాల్ రైటింగ్స్ పనుల నుండి మొదలుకుని అభివృద్ధి పనుల దాకా ఆ రెండో స్థాయి ఉద్యోగి అండర్లోనే కొనసాగాల్సిందే.కాదు కూడదు అంటే దేవాదాయ శాఖలో తనకు పరిచయమున్న ఉన్నతాధికారులతో మాట చెప్పించుకుని తన పైస్థాయి అధికారికి ఛాలెంజ్ విసురుతున్నట్లు తెలుస్తోంది. ఆలయానికి ఎండోమెంట్ ఆఫీసర్ ఉన్నప్పటికినీ ఆ ఆఫీసర్ పేరుకేనని ఆలయ పనులంతా ఈయన గారే చూసుకుంటారని బయట్ టాక్ నడుస్తోంది. సాధారణ బదిలీల్లో భాగంగా ఎక్కడికైనా బదిలీ చేసిన వెంటనే ముక్తీశ్వరుడి ఆలయం లోకి తనకున్న పరిచయాలతో వచ్చి చేరుతాడనేది బహిరంగ సత్యమే. ఈ నేపథ్యంలోనే కోరిన కోర్కెలు తీర్చిన ముక్తీశ్వరుడి ఆలయానికి కొందరు భక్తులు ఇచ్చే విరాళాల్లోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఓ భక్తుడు భక్తులు వంట గదుల నిర్మాణం కోసమని లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు తెలిసింది.దీంతో కన్నింగ్ మెంటాల్టీని ఉపయోగించిన సదరు ఉద్యోగి ఇది వరకే ఉన్న పాత వంట గదులకే కొన్ని కొత్త రేకులు వేయించి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. దేవుడి మీద నమ్మకంతో భక్తులు విరాళాలు ఇస్తుండగా వారి నమ్మకాలని వమ్ము చేస్తూ సదరు ఉద్యోగి జేబులు నింపుకుంటున్నట్లు అందరూ చర్చించుకుంటున్నారు.

## టెంపుల్ టెండర్లలోనూ వసూళ్లు

కాళేశ్వరంలోని ముక్తీశ్వరుడి ఆలయ సమీపంలో దేవుడి చిత్రపటాలు, కొబ్బరికాయలు, ఆట బొమ్మల దుకాణాలు, పూల దుకాణాలు, అమ్మవార్ల చీరెలు, స్వీటు షాపులు, హోటళ్లు, తదితర దుకాణాలకు గానూ టెండర్లను ఆహ్వానిస్తుంటారు. ఈక్రమంలో ప్రస్తుతమున్న టెండర్ ధరను సుమారు 20 శాతానికి పెంచి ఎక్కువ రేటుకు పాడించాల్సింది ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుతమున్న రేటుకుంటే తక్కువ రేటుకు పాడిన టెండరు దారులకు టెండర్లు అప్పగించినట్లు తెలిసింది.ఇందులో ఆయా షాపులకు సంబంధించి షాపుకో రేటు చొప్పున సుమారు రూ.30 వేల నుండి రూ.లక్ష వరకు రెండో స్థాయి ఉద్యోగి వసూలు చేసినట్లు సమాచారం.అయితే విషయం కాస్తా బయటికి పొక్కడంతో వరంగల్ దేవాదాయ శాఖ లోని ఉన్నత స్థాయి అధికారులు వచ్చి విచారణ చేపట్టారు. కాగా విచారణలో టెండరు ధర కంటే తక్కువ రేటుకు షాపుని ఇచ్చారని నిర్ధారణకు వచ్చిన అధికారులు ఆ షాపు టెండరు ను నిలిపివేశారు.ఇలా సదరు ఉద్యోగి కాళేశ్వరుడి సన్నిధిలో ఇష్టారాజ్యంగా ఏలుతుండగా పట్టించుకోవాల్సిన దేవాదాయశాఖ ఉన్నతాధికారులు మౌనంగా ఉంటున్న తీరు ప్రశ్నార్ధకంగా మారింది.


భారత కమ్యూనిస్టు పార్టీ( మావోయిస్టు )
తెలంగాణ రాష్ట్ర కమిటీ

ప్రకటనపత్రిక 29/10/2024

బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో మోసం చేసిన రాజకీయ నాయకులారా ఖబర్దార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పేరుతో అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి దళిత బంధు ఇప్పిస్తామని ఆశలు చూపి మొదటి విడత రెండో విడత అని లక్షల రూపాయలు తీసుకొని ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న రాజకీయ బ్రోకర్స్ లారా ఖబర్దార్ ఇప్పటికైనా తమ పద్ధతులు మార్చుకుని తిరిగి ప్రజల దగ్గర తీసుకున్న రూపాయలు ఇవ్వాలని హెచ్చరిస్తున్నాం. జయశంకర్ భూపాలపల్లి లో మహా ముత్తారం. మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి.మార్క రామ్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి మాజీ జెడ్పిటిసి భర్త లింగమల్ల దుర్గయ్య. మాజీ ఎంపిపి భర్త రత్నం సడవలి. పిసిసి నెంబర్ బెల్లంకొండ కిష్టయ్య. కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్. మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని భర్త రాకేష్. భూపెల్లి రాజు. మహాదేవపూర్. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు. మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు. పలిమెల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవాజి తిరుపతి. మల్హార్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు. భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్తపల్లి హరిబాబు. ప్రజల దగ్గర తీసుకున్న డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వాలి ఇవ్వని ఎడల ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నాం,

jagan
జగన్
అధికార ప్రతినిధి

# బీఆర్ఎస్ నాయకుల్లారా జాగ్రత్త..

- అమాయకులను మోసగిస్తే శిక్ష తప్పదు..
- మావోయిస్ట్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్
- కాటారం సబ్ డివిజల్ లో లేఖల కలకలం

అక్షర దర్బార్, వరంగల్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో మావోయిస్టు లేఖ కలకలం రేపుతోంది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరున నిన్న విడుదలైన లేఖ సంచలనంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితబంధు పేరుతో అమాయకులను మోసం చేసిన గులాబీ నాయకుల్లారా జాగ్రత్త అంటూ హెచ్చరించారు. అక్రమంగా వసూలు చేసిన డబ్బులు బాధితులకు తిరిగి చెల్లించకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కొందరు నాయకుల పేర్లను ప్రస్తావించడం గమనార్హం. మావోయిస్టు అధికార పార్టీ జగన్ లేఖ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

# ఈఆర్సీ తిరస్కరణ బీఆర్ఎస్ విజయమే

## తొర్రూరులో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

అక్షర దర్బార్,తొర్రూరు: విద్యుత్ చార్జీల ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సి) తిరస్కరించడం బీఆర్ఎస్ సాధించిన విజయమేనని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు. రాష్ట్ర ఈఆర్సి విద్యుత్ చార్జీల పెంపును ఆపిన సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...10 సంవత్సరాల్లో ఏనాడు విద్యుత్ చార్జీలు పెంచని బిఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను చేసిందని విమర్శించారు. ఈ పెంపుదల పేద ప్రజలపై పెను భారం అవుతుందని ధరలు పెంచవద్దని బీఆర్ఎస్ పెద్దలు కోరడంతో ఈఆర్సీ విద్యుత్ ధరల పెంపునకు అనుమతి నిరాకరించి ప్రజలకు న్యాయం చేసిందన్నారు. ప్రజల కోసమే బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, సీనియర్ నాయకులు తమ్మెర వీరభద్రరావు, కాలు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ లు ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు చెకిలేల మణిరాజ్, తూర్పాటి సంగీత రవి, పేర్ల జంపన్న, లేగల వెంకట రెడ్డి, ఈనెపల్లి శ్రీను, రాయిశెట్టి వెంకన్న, మహంకాళి భూపతి, జనార్దన్ రాజు, గుగులోతు రమేష్, వెంకన్న, భూసాని ఉప్పలయ్య, పులి వెంకన్న, సముద్రాల శీను, చెట్టుపల్లి సోమయ్య, జాటోత్ స్వామి, మెకానిక్ రాజు, రామ్మూర్తి, కొండ వెంకన్న, దేవేందర్ రావు, సురేందర్, బి.వెంకన్న, వెంకటరమణ, ఉపేందర్, నరేష్, శ్రీను, పాపయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు యర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.




సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

# 'శారద'లో హరిత దీపావళి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణములోని శారదా విద్యాలయంలో ముందస్తు దీపావళి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మార్క సత్యనారాయణ పాల్గొని పచ్చని చెట్లు, ప్రకృతి మధ్య "హరిత లక్ష్మి దేవీకి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీపావళి రోజున టపాసులు పేల్చి వాతావరణాన్ని కలుషితం చేయకుండా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.






# సర్వం సిద్ధం..!

- వచ్చే నెల ఆరు నుంచి రాష్ట్రంలో కుల గణన
- విధుల్లో 75 వేల మంది సిబ్బంది.. పర్యవేక్షకులుగా మరో 15 వేల మంది..
- పదిహేను రోజులపాటు నిర్వహణ
- 54 అంశాలు, ఏడు దశలతో ఫార్మాట్ ..
- ఆస్తులు.. అప్పులు..
- తినే తిండి, వాడే వాహనాలు...
- పదవులు, వ్యాధులు కూడా..
- సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేగా నామకరణం
- పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు
- సర్వే విజయవంతం కోసం అధికార యంత్రాంగానికి డిప్యూటీ సీఎం భట్టి దిశానిర్దేశం..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో కుల గణనకు రంగం సిద్ధమైంది. వచ్చే నెల ఆరు నుంచి రాష్ట్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆస్తుల నుంచి మొదలుకుని అప్పుల వరకూ, తినే తిండి దగ్గర్నుంచి వాడే వాహనాల దాకా, వ్యక్తులు అనుభవించే పదవులు, హోదాల వరకు అన్నింటినీ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల ఆరోగ్య సమస్యలు, వారికున్న సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులను సైతం అందులో విధిగా పొందుపరచాలని సూచించింది. ఆ మేరకు మొత్తం 54 అంశాలతో 'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన'ను సర్కార్ చేపట్టబోతోంది. సంబంధిత ఫార్మాట్‌ను రాష్ట్ర ప్రణాళికా శాఖ ఇప్పటికే రూపొందించింది. మొత్తం 54 ప్రశ్నలతో కూడిన ఏడు పేజీలను నమూనాగా ప్రచురించింది. ఈ ఫార్మాట్‌లో ఆస్తులతో పాటు రిజర్వేషన్ల ద్వారా పొందిన ఉద్యోగాలు, పదవులు, ఇతర హోదాలను కూడా పొందుపరచాలని అధికారులకు దిశా నిర్దేశం చేసింది. తద్వారా పౌరులు, వారి కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆదేశించింది. ఇంటి నంబర్ల కోసం ప్రత్యేక కోడ్‌ను కేటాయించింది.

**పకడ్బందీగా, పారదర్శకంగా..**

గత బీఆర్ఎస్ సర్కార్... 2014లో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక్కరోజులో ఆ సర్వేను పూర్తి చేశారు. అయితే అందులోని విషయాలను మాత్రం పదేండ్లపాటు బయట పెట్టకపోవటం గమనార్హం. ఈ నేపథ్యంలో తాము మరోసారి సమగ్ర కుటుంబ సర్వేను, తద్వారా కుల గణనను చేపడతామంటూ ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించారు. ఆయన సూచనల మేరకు ఈసారి ఎలాంటి వివాదాలు లేకుండా, ఆరోపణలు రాకుండా గణన చేపట్టాలని ప్రభుత్వం భావించింది. తద్వారా సర్వేలో పారదర్శకతకు పెద్ద పీట వేయాలని నిర్ణయించింది. ఇందుకోసం సామాజికవేత్తలు, యూనివర్సిటీల ప్రొఫెసర్లు, పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అనే సంస్థ ప్రతినిధులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు. వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా న్యాయపరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది.

సర్వే సందర్భంగా రాష్ట్రంలో ఏ కులం జనాభా ఎంత? ఎవరెవరికి సంక్షేమ పథకాలు ఎంత మేరకు అందాయి? అవి అందని వారి సంఖ్య ఎంత? తదితరాంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్వే నేపథ్యంలో అధికారులు, సిబ్బంది 15 రోజుల పాటు క్షేత్రస్థాయిలోనే ఉండాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. ప్రజలకు సంబంధించిన అన్ని వివరాలను వారు సేకరించనున్నారు. ఆ రకంగా రాష్ట్రంలోని 1.10 కోట్ల కుటుంబాలపై సర్వే చేపట్టనున్నారు.

**54 ప్రశ్నలు..**

మొత్తం 54 ప్రశ్నలను ఫార్మాట్‌లో చేర్చగా, ఇందులో సగం వ్యక్తులు, కుటుంబాలకు సంబంధించినవి కాగా, మిగతావి వ్యక్తిగత వివరాలకు సంబంధించినవి ఉన్నాయి. సర్వేలో భాగంగా మొదటి దశలో అధికారులు కుటుంబ సభ్యుల సంఖ్యను సేకరిస్తారు. ఆ తర్వాత కుటుంబ యజమాని, సభ్యులు, యజమానితో సంబంధం, జెండర్, మతం, కులం/సామాజిక వర్గం, ఉప కులం, కులానికి సంబంధించిన ఇతర పేర్లు, వయస్సు, మాతృభాష, ఆధార్ నంబర్లను సేకరించనున్నారు. రెండో దశలో ఓటర్ ఐడీ కార్డు, వికలాంగులైతే సంబంధిత పూర్తి వివరాలు, వివాహమైందా? కాలేదా? పెండ్లి నాటికి వయస్సు, ఆరేండ్ల వయసులోపు పిల్లలను పాఠశాలలో చేర్చారా? లేదా? ఒకవేళ చేర్పితే వారి చదువు వివరాలు, మధ్యలో బడి మానేస్తే అందుకుగల కారణాలు మొదలగు అంశాలను సేకరిస్తారు. మూడో దశలో కుటుంబ సభ్యులు చేస్తున్న వృత్తి, ఉపాధి, ఉద్యోగం, రోజువారీ వేతనాలు, జీతభత్యాలు తదితర వివరాలను నమోదు చేసుకుంటారు. వీటితోపాటు కుటుంబ సభ్యులకున్న జబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులు, వార్షికాదాయం, పన్ను చెల్లింపులు, బ్యాంకు ఖాతాలు తదితరాంశాలను సేకరిస్తారు. నాలుగో దశలో రిజర్వేషన్లకు సంబంధించిన విషయాలు, ఐదో దశలో భూమి, ధరణి పాస్‌బుక్కులు, భూమిపై తీసుకున్న రుణాల వివరాలను నమోదు చేసుకుంటారు. ఆరో దశలో ఒక్కో కుటుంబానికున్న పశుసంపద, గొర్రెలు, మేకలు, కోళ్లు, బాతులు, ఇతర పెంపుడు జంతువులు, పక్షుల గురించి నమోదు చేసుకుంటారు. ఇక చివరిదైన ఏడో దశలో కుటుంబ సభ్యుల స్థిరచరాస్తులు, ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, నివాస గృహాలు, ...



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

## నిర్లక్ష్యం వీడండి

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగంగా పూర్తి చేయండి
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షర దర్బార్ , వరంగల్ : ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ఆ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పురోగతి, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 31 వేల 800 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రాగా, అందులో 1957 దరఖాస్తులు మాత్రమే పరిశీలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు అలసత్వాన్ని వీడి అంకితభావంతో దరఖాస్తుల పరిశీలన వేగిరం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎల్ఆర్ఎస్ పరిశీలన కోసం ఏర్పాటు చేసిన ప్రతి బృందం ప్రతిరోజు ఖచ్చితంగా ఇరవై దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను అదే రోజు అందజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఏర్పాటుచేసిన రెవెన్యూ, మున్సిపల్, సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పరిశీలన పూర్తి చేయాలనీ ఆదేశించారు.

## మోకిల పీఎస్ కు రాజ్ పాకాల

**పోలీసుల విచారణకు హాజరైన కేటీఆర్ బావమరిది**

అక్షరదర్బార్, హైదరాబాద్: జన్వాడ ఫామ్‌హౌస్ కేసుకు సంబంధించి మాజీమంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇవాళ మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఇటీవల రాజ్పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. జన్వాడ ఫామ్‌హౌస్లో జరిగిన పార్టీకి సంబంధించి విషయాలపై విచారించాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఇటీవల సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే.

**ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు ..**

ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఫామ్‌హౌస్ యజమాని రాజ్ పాకాల శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. ఈ క్రమంలో భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో తనిఖీలు చేపట్టిన పోలీసులు 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించారు. దీంతో డ్రగ్స్ టెస్టు నిర్వహించి పోలీసులు రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారించారు. ఈ మేరకు ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు.

## ఎస్పీఎఫ్ కు బాధ్యతలు

- సచివాలయం భద్రతా విధుల నుంచి తెలంగాణ స్పెషల్ పోలీస్ తొలగింపు
- రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం..

అక్షరదర్బార్, హైదరాబాద్: ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ పోలీస్ బెటాలియన్ సిబ్బంది (తెలంగాణ స్పెషల్ పోలీస్) చేస్తున్న ఆందోళనతో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం వారు చూస్తున్న సచివాలయం భద్రతను మళ్లీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ – ఎస్పీఎఫ్కు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేసింది. కొత్త సచివాలయం ప్రారంభం నుంచి తెలంగాణ స్పెషల్ పోలీస్ భద్రత విధులు నిర్వహించింది. సుమారు 600 మంది సిబ్బంది ఈ రోజువారి విధుల్లో ఉండేవారు. అంతకుముందు 25 ఏళ్లుగా ఎస్పీఎఫ్ సెక్రటేరియట్ సెక్యూరిటీని చూసుకునేది. కేసీఆర్ సర్కార్ కొత్త సచివాలయం నిర్మాణం తరువాత ఆ బాధ్యతలు తెలంగాణ స్పెషల్ పోలీస్కు అప్పగించారు. ఇప్పుడు మళ్లీ రేవంత్ సర్కార్ ఎస్పీఎఫ్కు అప్పగిస్తూ ఇవాళ ఉ ఉత్తర్వులు జారీ చేసింది.

## రేవంత్ కి కీలక బాధ్యతలు

- మహారాష్ట్ర ఎన్నికల స్టార్ క్యాంపైనర్ గా నియామకం
- జాబితా విడుదల చేసిన ఏఐసీసీ..



అక్షరదర్బార్, హైదరాబాద్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్టార్ క్యాంపెయినర్ ల జాబితాను కాంగ్రెస్ ప్రకటించింది కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంకతో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య జాబితాలో ఉన్నారు. కాగా నవంబర్ 24 మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీతో పాటు ఇతర పార్టీలు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే సత్యంకు బెదిరింపు కాల్స్



అక్షర దర్బార్, హైదరాబాద్: చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపింది. కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు ఎమ్మెల్యే సత్యంకు గత సెప్టెంబర్ నెలలో 28వ తేదీన మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో తెలియని నెంబర్ 447886696497 ద్వారా ఫోన్ కాల్ రాగా, నిందితుడు కాల్ లో మాట్లాడుతూ తనకు 20 లక్షల రూపాయలు చెల్లించాలని ఎమ్మెల్యే సత్యంను డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వని పక్షంలో తనను రాజకీయంగా అప్రతిష్టపాలు చేసి తన గౌరవానికి భంగం కలిగే చర్యలకు పాల్పడతానని.. తన ఇద్దరు పిల్లలను అనాధలు అయ్యేలా చేస్తానని బెదిరింపు లకు గురి చేశాడు. తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ పై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై 339/2024, భారతీయ న్యాయ సంహిత 308, 351(3), (4) సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో నిందితుడు రంగారెడ్డి జిల్లా బోడుప్పల్ లోని భవాని నగర్ కి చెందిన యాస అఖిలేష్ రెడ్డి (33) అని, ఇతడు ప్రస్తుతం లండన్ లో ఉన్నాడని గుర్తించారు. అక్కడినుండే బెదిరింపులకు పాల్పడ్డాడని తేలిందని సదరు నిందితుడిపై బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ద్వారా లుక్ అవుట్ సర్కులర్ జారీ చేశామని ఏసీపీ వెంకటరమణ వెల్లడించారు.



కలెక్టర్ కు పూల కుండీని ఇస్తున్న రాథోడ్ రమేష్

# కలెక్టర్ ప్రావీణ్యను కలిసిన ఆర్డీవో..

* బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ రమేష్
* శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

అక్షర దర్బార్, హనుమకొండ : హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను హనుమకొండ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ రమేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్లోని చాంబర్ లో కలిసిన ఆర్డీవో మొక్కను అందజేశారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని ఆర్డీవో రాథోడ్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు హనుమకొండలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో గా రాథోడ్ రమేష్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో కు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద, హాజరైన వివిధ శాఖల అధికారులు

# సమగ్ర కుటుంబ సర్వేను జయప్రదం చేయాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- అధికారులకు దిశానిర్దేశం

అక్షర దర్బార్, వరంగల్ :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నంబరు 6 నుంచి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, రాజకీయ,కుల సర్వే) పై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి కలెక్టర్ సామాజిక, ఆర్థిక, సర్వే మార్గదర్శకాలపై మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీ వోలు, సూపర్వైజర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పిపోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కగా సంబంధిత గణకుడు నిర్వహించాలని చెప్పారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సర్వేకు జిల్లా పరిషత్ సీఈఓ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని అన్నారు. ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో గణకులు ఇంటింటికి తిరిగి సర్వే చేస్తారన్నారు. దీనిపై మండల స్థాయిలో గణకులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 2.63 లక్షల కుటుంబాలున్నాయని, 150 కుటుంబాలకు ఒక గణకుడు చొప్పున 1841 గణకులచే సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. 10 మంది గణకులకు ఒక సూపర్వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్వైజర్ పది శాతం రాండంగా డేటా ఖచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు పూర్తిగా శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య , ఉపాధి, రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. నవంబర్ 3 నుండి 6వ తేదీ వరకు గృహాల లిస్టింగ్ చేసుకొని నవంబర్ 6వ తేదీ నుండి సర్వే ప్రారంభించాలని ఆదేశించారు.

# ఛాంబర్ అభివృద్ధికి సహకరిస్తాం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

అక్షర దర్బార్,తొర్రూరు: చాంబర్ ఆఫ్ కామర్స్ తో పాటు వ్యాపారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు భరోసానిచ్చారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరుకు మూడు రోజుల క్రితం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడి హీరాదార్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ ఘన విజయం సాధించగా వారిని అభినందించారు. మచ్చ సురేష్ తో పాటు కార్యవర్గ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా హైదరాబాదులో ఎమ్మెల్యేతో పాటు ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మచ్చ సురేష్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఛాంబర్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళలా అండదండలు అందిస్తామని, తొర్రూరులో వ్యాపార రంగం ఇంకా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. వ్యాపారుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మచ్చ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రేవూరి శ్రీనివాస్, వనమాల ప్రకాష్, మినకంటి శ్రీనివాస్, మద్ది భాస్కర్ తదితరులు ఉన్నారు.



సురేష్ ను సత్కారిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి



సమగ్ర కుటుంబ సర్వే పై శిక్షణ ఇస్తున్న అధికారులు

# సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ తరగతులు

అక్షర దర్బార్, రేగొండ: మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సర్వే – సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొరకు ఉమ్మడి రేగొండ మండల ఎన్యూమరేటర్ల కు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కుటుంబ సర్వేను ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా నిర్వహించాలని ఎన్యూమరేటర్ల కు దిశా నిర్దేశం చేసి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్డీవో మంగిలాల్, రేగొండ మండల సర్వే స్పెషల్ ఆఫీసర్ కె.శ్రీనివాస్, గోరి కొత్తపల్లి మండల సర్వే స్పెషల్ ఆఫీసర్ మంజుల దేవి, రేగొండ ఎమ్మార్వో శ్వేత,గోరి కొత్తపల్లి మండల ఎమ్మార్వో వీరభద్రం,రేగొండ ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, ఎంపీ ఓ రాంప్రసాద్ రావు, ఉమ్మడి మండలాల పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్ ఏఈవో లు, రెవెన్యూ సిబ్బంది, ఐకెపి సీసీ లు,టీ ఏ లు, అంగన్వాడి టీచర్లు, ఐకెపి వీవోఏ లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడుతాం..

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్ ,భూపాలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై రూ.18500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని సమర్థవంతంగా ఆపడంలో విజయం సాధించిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ ఇంచార్జి గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో గండ్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి రోజు ప్రజలను ఇబ్బందులు పెట్టే పనులు, ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజలపై భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్సీకి కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లిలో తన హయాంలో నిరుపేదలకు కేటాయించిన డబుల్ బెడ్రూం ఇండ్లను నేటి పాలకులు అర్హులకు కేటాయించకుండా మరుగున పెడుతూ ఇతర వ్యక్తులకు ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. దీపావళిలోపు అర్హులకు ఇవ్వకుంటే తాళాలు పగలగొట్టి గృహప్రవేశం చేస్తామని హెచ్చరించారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



# అడ్డగోలుగా టపాసుల దుకాణాలు

- కాటారంలో నిబంధనలకు పాతర
- జనావాసాల్లోనే క్రాకర్స్ దుకాణాలు
- ప్రతీ షాపు నుండీ అధికారుల వసూళ్లు

అక్షర దర్బార్,కాటారం : కాటారం లో అధికారులంతా కుమ్మక్కవుతారు.రాష్ట్రమంతా ఓ నిబంధన ఉన్నా సరే కాటారంలో ఆ నిబంధనలు అసలే చెల్లవని అధికారులు సెలవిస్తున్నారు.ఎందుకంటే ఇక్కడంతా అధికారులకు ప్రతీ విషయంలో మామూళ్లే కాబట్టి. చిన్న, పెద్దా కలిసి జరుపుకునే దీపావళి పండుగను కొందరు వ్యక్తులు టపాసుల దుకాణాల పేరుతో దందా కు దిగారు.కాటారం మండలకేంద్రంలో అడ్డగోలుగా టపాసుల దుకాణాలు ఏర్పాటవుతున్న తీరు ఆశ్చర్యార్ధకరంగా మారుతున్నది.జనావాసాలు,ప్రధాన రహదారులు,వాణిజ్య కేంద్రాల్లోనే దర్జాగా టపాసుల దుకాణాలను ఏర్పాటుచేసుకోగా అడిగే వారు లేకపోవడంతో కాటారంలో నిబంధనలు చెల్లవంటూ టపాసుల షాపు నిర్వాహకులు భింకం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను శాసించే స్థాయిలో టపాసుల షాపు నిర్వాహకులు రాజకీయ,ఆర్థిక బల అండదండలను ప్రదర్శిస్తుండగా జీ హుజూర్ అంటూ అధికారులు తమ విధేయతను చాటుకుంటున్నారు.

### జనావాసాల్లోనే టాపాసుల షాపులు

కాటారం–మంథని వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు 9 పటాసుల షాపులు జానావాసాలు తిరిగే ప్రాంతాల్లో ఏర్పాటుచేశారు.ఆ ప్రధాన రహదారిపై నిత్యం ప్రజలు తిరుగుతుంటుండగా అవేమి పట్టించుకోకుండానే టపాసులు షాపులు పెట్టుకున్నారు. ఇందుకు గానూ టపాసుల దుకాణాలకు అనుమతులిచ్చే అధికారులంతా ఒక రేట్ను మాట్లాడుకుని ఫిక్స్ చేసుకోగా మాకేం కాదనే ధీమాతో చెల్లా చెదురుగా దుకాణాలను పెట్టుకున్న తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది.అక్కడే వైన్ షాపు సైతం ఉండగా తాగిన మైకంలో సిగరేట్ ముట్టించుకుని వదిలేసిన ఎంత పెద్ద నష్టం జరుగుతుందో ఇట్టే ఊహించుకోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఊరికి దూరంగా ఒకే చోట గ్రౌండ్లో షాపులు పెట్టుకోవాల్సింది ఉండగా అందుకు గ్రామ పంచాయితీ అధికారులు సైతం ముగ్గులు వేశారు.అయితే టపాసులు షాపు నిర్వాహకులంతా కలిసి అధికారులనంతా మేనేజ్ చేసుకున్న తీరు ఔరా అనిపిస్తుంది...


తడిసిన వడ్లను చూపుతున్న రైతు

# అకాల వర్షం... తడిసిన ధాన్యం..!

అక్షర దర్బార్, కేసముద్రం : మండలంలో బుధవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి రైతులు ఆరబెట్టిన ధాన్యంలోకి వర్షపు నీరు చేరింది.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రైతన్నలు ఆరబోసిన వరిధాన్యం తడిసి ముద్దయింది. మండలంలోని అన్ని గ్రామాల్లో గత వారం రోజులుగా రైతన్నలు వరి పంట కోతలు ప్రారంభించి..రైతులు కేసముద్రం మార్కెట్లో విక్రయించేందుకు తెచ్చిన వరి ధాన్యం మార్కెట్ ఆవరణలో ఆరబోసుకున్నారు. ఒక్కసారిగా కురిసిన అకాల వర్షంతో చేతికి వచ్చిన ధాన్యం తడిసి పోయింది.దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభిస్తునప్పటికీ తూకం వేయడం మాత్రం ప్రారంభించకపోవడంతో..వరి ధాన్యం రాశులు కేసముద్రం మార్కెట్లో కుప్పలు కుప్పలుగా పేరుక పోయాయని రైతులు వాపోయారు.తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వరి ధాన్యం తూకం వేసి కొనుగోళ్లు ప్రారంభించాలని రైతన్నలు కోరుతున్నారు...

# సబ్ స్టేషన్ స్థలాన్ని మార్చాలి

- మాజీ ఎంపీటీసీ స్వాతి రాహుల్
- కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

అక్షర దర్బార్,కేసముద్రం :కేసముద్రం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన 33/11 కెవీ విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని మార్చాలని మాజీ ఎంపిటీసి కొమ్ము స్వాతి రాహుల్ ఆధ్వర్యంలో బుధవారం చైతన్య నగర్ కాలనీ వాసులు కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము స్వాతి రాహుల్ మాట్లాడుతూ.. కేసముద్రం మండలానికి మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు మొదట తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని స్థలాన్ని ఎంపిక చేశారని, నిత్యం జనసంచారంతో రద్దీగా ఉండే తహసీల్దార్ కార్యాలయంలో సబ్ స్టేషన్ ఏర్పాటును విరమించుకోవాలన్నారు. మండలంలోని మహముద్ పట్నం శివారులోని కేసముద్రం విలేజి పెద్దచెరువు దారి వెంట సర్వే నెంబరు 485లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు వల్లందాసు రవి, పందుల సంజీవ, పోలెపాక శంకర్, రామకృష్ణ, నాగరాజు, శ్రీను, సామేలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

# బీఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటా..

## కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్ సంగెం : సంగెం మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం హనుమకొండలోని తన నివాసంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మీకు అండగా ఎల్లప్పుడూ ఉంటానని భరోసా ఇచ్చారు. ఆరు గ్యారెంటీల హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజురై ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన వారికి బిల్లుల గురించి నాయకులు మాజీ ఎమ్మెల్యే ని అడగగా బిల్లుల మంజూరుపై కోర్టులో కేసు నడుస్తున్నదని,త్వరలోనే సానుకూలంగా తీర్పు వస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గూడా సుదర్శన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, బొంపల్లి దిలీప్ రావు,జక్క మల్లయ్య యాదవ్, దోపతి సమ్మయ్య యాదవ్, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి



మాట్లాడుతున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

- క్షేత్రస్థాయిలో చర్చకు అధికార పార్టీ కసరత్తు
- గాంధీభవన్‌లో పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ కీలక సమావేశం
- సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు హాజరు
- కుల గణనపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం
- 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని సూచన
- దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణను మార్చాలని పిలుపు
- నవంబర్ 2న అన్ని జిల్లాల డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సమావేశాలకు నిర్ణయం

# కుల గణనపై ఫోకస్

అక్షరదర్బార్, హైదరాబాద్: కుల గణనపై కాంగ్రెస్ దృష్టి సారించింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు అధిష్టానం కసరత్తు మొదలుపెట్టింది. క్షేత్రస్థాయిలో చర్చకు అధికార పార్టీ తెరలేపింది. ఈ దిశలో పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణపై మరింత ఫోకస్ పెంచింది. ఇటీవలే అన్ని రాష్ట్రాలతో బీసీ కులగణనపై సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే నేడు గాంధీభవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లతోపాటు డీసీసీ అధ్యక్షులతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్ష తన కీలక భేటీ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు హాజరయ్యారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టనుండటంతో ఈ సర్వేను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారు. నవంబర్ 6 నుంచి రాష్ట్రంలో ప్రక్రియను ప్రారంభించనున్నారు. నవంబర్ రెండో తేదీన కులగణనపై అన్ని జిల్లాల డీసీసీ అధ్యక్షులు పెద్దఎత్తున సమావేశాలు నిర్వహించి ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించ ారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతోపాటు కుల గణనపై సందేహాలు నివృత్తి చేసేందుకు గాంధీ భవన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయనున్నారు.

## దేశానికే రోల్ మోడల్ : రేవంత్ రెడ్డి

తెలంగాణను కుల గణనలో దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కుల గణనపై గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కుల గణన ప్రక్రియపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ సూచించారు. బాధ్యతగా పనిచేయాలని, కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యం తరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని సీఎం రేవంత్ హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధంకావాలని పార్టీ శ్రేణులకు రేవంత్ పిలుపునిచ్చారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని రేవంత్ అన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్‌గా పరిగణలోకి తీసుకునేలా డాక్యుమెంట్ ను కేంద్రానికి పంపుతామని సీఎం రేవంత్ చెప్పారు.

## ప్రతిష్ఠాత్మంకంగా తీసుకోవాలి


రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే బీసీ కుల గణనను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం కుల గణనపై గాంధీ భవన్ లో నిర్వహించిన సమీక్ష సమావే శంలో పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనే కుల గణనపై స్పష్టమైన ప్రకటన చేశారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. నవంబర్ రెండో తేదీన కులగణనపై అన్ని జిల్లాల డీసీసీ అధ్యక్షులు పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించి ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతోపాటు కుల గణనపై సందేహాలు నివృత్తి చేసేందుకు గాంధీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# దీపావళి కానుక

**ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ గుడ్ న్యూస్**

**3.64 శాతం డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ**

**పెరిగిన కరువు భత్యం 2022 జులై 1 నుంచి అమలు..**



అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు దీపావళి సందర్భంగా గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు 3.64 శాతం కరవు భత్యం (డీఏ) పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2022 జులై 1వ తేదీ నుంచి డీఏ పెంపు వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. నవంబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లించను న్నారు. 2022 జులై 1వ తేదీ నుంచి అక్టోబర్ 31, 2024 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల కేబినెట్ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్ల డీఏ పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ప్రభుత్వ నిర్ణయం మేరకు డీఏ పెంపుపై జీవోలు 120, 121 జారీ చేసింది. మార్చి 31, 2025వ తేదీలోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలను 17 సమాన వాయిదాల్లో చెల్లిస్తామని ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.

## బకాయిలు..

అలాగే సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమచేయన్నట్లు ప్రభుత్వం తెలిపింది. మిగిలిన 90 శాతం వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో సీపీఎస్ ఉద్యోగులకు చెల్లించను న్నారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో డీఏ చెల్లింపులు చేపట్టను న్నారు. 2025 జనవరి నుంచి రిటైర్డ్ ఉద్యోగులకు 17 సమాన వాయిదాల్లో డీఏ బకాయిలు చెల్లించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది.

# సంక్షేమ వసతి గృహాల్లో డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంపు

**ప్రభుత్వం ఉత్తర్వులు**

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ సర్కార్ విద్యార్థులకు శుభ వార్త చెప్పింది. రాష్ట్రంలోని అన్ని గురుకులాలు, శాఖలకు చెందిన అనుబంధ హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 3 నుంచి 7వ తరగతి వరకు రూ.950 గా ఉన్న డైట్ ఛార్జీలను రూ.1,330కి పెంచారు. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1,540కి పెంచారు. ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1,500 నుంచి రూ.2,100కి పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,65,700 మంది హాస్టల్ విద్యార్థులు ఉన్నారు. 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మోటిక్ ఛార్జీలను రూ.175కి పెంచారు. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.75 నుంచి రూ.275కి పెంచారు.

# మయోనైజ్ పై నిషేధం

**వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం**

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మయోనైజ్ నిషేధిస్తూ వైద్యారోగ్య శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆహార భద్రత అధికారులతో సమీక్ష అనంతరం వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిష నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కల్తీ ఆహారం తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాల వుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల హైదరాబాద్ లోని నందినగర్ లో మోమోస్ లో మయోనైజ్ తిని ఓ మహిళ మృతి చెందగా.. 20 మందిదాకా ఆసుప త్రుల పాలయ్యారు. అలాగే నగరంలోని పలు ప్రముఖ రెస్టారెంట్లలో కూడా తరుచూ ఇలాంటి ఘటనలు జగరడంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది.

# సీఎం డ్రగ్స్ టెస్ట్ కు రావాలి

**హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

అక్షర దర్బార్, హైదరాబాద్: తుగ్లక్ సీఎం రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ సవాల్‌ను స్వీకరించి గులాబీ ఎమ్మెల్యేలు రెడీగా ఉన్నారని చెప్పారు. అనిల్ కుమార్ తనకు మంచి మిత్రుడని, తన పంచాయితీ ఆయనతో కాదని.. రేవంత్‌రెడ్డితోనని వెల్లడించారు. డ్రగ్స్ కేసులో తనను ఇరికించాలని రేవంత్ ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము కౌశిక్‌రెడ్డిని ట్రాప్ చేయలేదని ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రెస్‌మీట్ పెట్టి చెప్పాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో డ్రగ్స్ టెస్ట్‌కు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి కౌశిక్ సవాల్ చేశారు. తాము డబ్బా పట్టుకుని రెడీగా ఉన్నామని స్పష్టం చేశారు. తనను ట్రాప్ చేసినట్టు రాజ్ పాకాల కుటుంబాన్ని ఇరికించాలని చూశారని ఆరోపించారు.